


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు 11


### నాలా పూడికతీత,

# పరిశుభ్రతపై దృష్టి సారించాలి

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మల్లేపల్లి నాలాలో పూడికతీత, పరిశుభ్రత పనులను చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.సోమవారం మెహదీపట్నం సర్కిల్ పరిధిలోని మల్లేపల్లి నాలాను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత... నాలాలో పేరుకుపోయిన మట్టిని తొలగించే చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. తద్వారా భారీ వర్షాల సమయంలో నాలా సమీప ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.అవసరమైన చోట నాళాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేలా చూడాలని కమిషనర్ సూచించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా, నాలాలో స్వేచ్ఛగా ప్రవహించేలా ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు.

### ప్రజలు సమర్పించిన

# ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలు ప్రజావాణిలో అందజేసిన ఫిర్యాదులపై సత్వరమే అధికారులు స్పందించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటా చారి తోకల్సి ఆయన ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. వికలాంగులు,వయో వృద్ధులు వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఆర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సి.ఎం. ప్రజావాణిద్వారా వచ్చిన దరఖా స్తులను పరోగతిపై ఆయన సమీక్షించారు.

మిగతా 2లో

## నాలా పరివాహక ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిన్న రాత్రి కురిసిన వర్షానికి నీట మునిగిన ప్రాంతాల్లో కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి పర్యటించారు. నాలాలో చెట్టు విరిగి పడిపోవడం వల్ల నాలా ప్రహరీ గోడ కూలింది అని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే జీహెచ్ఎంసి సిబ్బందిని అప్రమత్తం చేసి చెట్టుని తీసి ప్రహరీ గోడను నిర్మించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాలు కురుస్తున్నాయి నాలా పరివాహక ప్రాంతం నివాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటికి రాకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు, డీఈ వెంకటేష్, డిఆర్ఎఫ్, హార్టికల్చర్ సూపర్‌వైజన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### " ఆరోగ్య మహిళాశక్తి" ని

# విజయవంతం చేయండి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లాలో ఈనెల 17వ తేదినుంచి అక్టోబరు,2వ తేదివరకు నిర్వహించే ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంను విజయవతం చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంలో ఐ.ఎం.ఏఊ. అధ్యక్షులు డా. ద్వారకానాథ్‌రెడ్డి, సెక్రెటరి డా. ఆశోక్‌కుమార్‌లతోకల్సి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాంపుల నిర్వహణను షెడ్యూల్ ప్రకారం సిద్ధంచేసి, ప్రణాళికబద్ధంగా ప్రతి రోజు ఒక స్పెషాలిటీ క్యాంపును,ఒక మెగా క్యాంపును నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ క్యాంపుల నిర్వహణలో 14 రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలని,భాగస్వామ్యంతో కల్సి పనిచేయాలని ఆమె తెలిపారు. యు.పి.హెచ్.సి.లలో గైనకాలజీ సర్వీసెస్,సిరియాట్రిక్ సర్వీసెస్, ఈ.ఎన్.టి.,డెంటల్,టి.బి.,డెర్మటాలజీ,న్యూట్రిషన్,సైక్రోయాట్రిస్ట్,అప్తాలామిక్ తదితర మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. ఈనెల 17వ తేదిన క్యాంపును అమీర్‌పేట్‌లో రాష్ట్ర మంత్రుల చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. వెంకటి, డిటిసిఓ డా. చల్లాదేవి, ఇన్‌ఛార్జీ డి.సిఇ. హెచ్.ఎస్. శ్రీనివాసరావు, గాంధీ,ఉస్మానియా,సరోజినీదేవి కంటీ ఆసుపత్రి సూపరింటెండెంట్లు, ఎస్సీ,ఎసీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ అధికారులు,వివిధ విభాగాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సామాజిక చైతన్య వేదిక సలహాదారుగా నాగ నరసింహ

## నియామక పత్రం అందజేసిన నర్రి స్వామి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ముఖ్య సలహాదారుగా హై కోర్టున్యాయవాది వేదాంతం నాగ నరసింహ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్‌ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ హై కోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి హాజరై నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య పరచడానికి చైతన్యవంతమైన హై కోర్టు న్యాయవాది వేదాంతం నాగ న రసింహ ను ముఖయ సలహాదారుగా నియమిస్తున్నట్లు తెలిపారు. వేదాంతం నాగ నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను వేదిక ముఖ్య సలహదారుగా నియమించినందుకు శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికోసం పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్, సింగం కృష్ణ, కార్యదర్శి అనిమల్ల శ్రీ రామ్, మండల అధ్యక్షుడు పల్లె వెంకట్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కజం శ్రావణ్, రాష్ట్ర నాయకులు దువ్వ నవీన్, ఎర్రోళ్ల గిరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు మన్నే గణేష్ యాదవ్ 6వ జయంతి

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు మన్నే గణేష్ యాదవ్ 6వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ఓల్డ్ బోయిన్పల్లిలోని భాగ్యశ్రీ గార్డెన్ లో బ్లడ్ డొనేషన్, ఫ్రీ మెడికల్ హెల్త్ చెకప్, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు హాజరై క్యాంపును ప్రారంభించారు. రాఘవేంద్ర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విశాల్ రాజులతోపాటు ఆసుపత్రి సిబ్బంది సుమారు 700 పైగా జనరల్ హెల్త్ చెకప్ చేశారు. అదేవిధంగా పంజాగుట్టకు చెందిన మిత్ర బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో డాక్టర్ భానుచందర్, డాక్టర్ కత్తిజా ఫాతిమా రక్తాన్ని సేకరించారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో సుమారు 140 మందికి పైగా యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అంతేకాకుండా సికింద్రాబాద్ వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సామాజిక దృక్పథాన్ని వంట పట్టించుకున్న మన్నే గణేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మందికి



స్ఫూర్తినిచ్చారని అన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రస్తుతం మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. గణేష్ యాదవ్ కుమారులు కుటుంబ సభ్యులు ఆయన జయంతి సందర్భంగా ఎంజివై ఫౌండేషన్ ను ఏర్పాటుచేసి ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ఆయన కన్న కలలను నిజం చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఎర్రల్లో శ్రీనివాస్, టి ఎన్ శ్రీనివాస్, పాటిమీది జగన్మోహన్ రావు తదితరులతోపాటు మన్నే గణేష్ యాదవ్ మిత్ర బృందం అభిమానులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్నే గణేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, మక్కల నర్సింగరావు, ఇర్ఫాన్ బాయ్, గడ్డం నర్సింగ్ రావు, హరినాథ్, బుర్రి యాదగిరి, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, మహిళా నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్స్ నూతన సంక్షేమ సంఘం ఎన్నిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లను సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ ముదిరాజ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ ముదిరాజ్, వారి కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ 13వ బ్లాక్ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ శేఖర్, జనరల్ సెక్రెటరీ కాంతారెడ్డి, ట్రెజరర్ సందీప్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రావుఫ్, సభ్యులు రమేష్, మొహమ్మద్ యూనిస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నడిగడ్డ తండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో..

# నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ




మియాపూర్,మేజర్ న్యూస్ : నడిగడ్డ తండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా లో నెలకొన్న పలు సమస్యలపై స్వామి నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, కస్టోడియన్ ఎనిమి ప్రాపర్టీ డిప్యూటీ సెక్రటరీ ముంబాయి, సెక్రెటరీ అశోక్ కుమార్ , సీఆర్పీఎఫ్ సెకండ్ కమాండెంట్ అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి,ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకారెడ్డి, డీసీ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నడిగడ్డ తాండాలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నడిగడ్డ తాండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నడిగడ్డ తండా , సుభాష్ చంద్రబోస్ నగర్, ఓంకార్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, రోడ్లు డ్రైనేజీ, మంచి నీటి సరఫరా, బస్తీ దవాఖాన, వీధి దీపాలు మొదలైన మౌలిక వసతులు కల్పించామని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడలేదని అన్నారు. వారం రోజుల్లో సమగ్ర నివేదిక అందిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్ట్రికల్ , పారిశుద్ధ్య విభాగం, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సమర్పించిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి :**

పెండింగ్‌లోఉనన ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని సారించి త్వరగా పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో 128 ఆర్జీలు అందాయని,వీటిలో హౌసింగ్,ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్స్ రెవెన్యూ ఇతర శాఖలనుంచి ఫిర్యాదు అందినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం, సి.పి.ఓ. డా. సురేదర్,డి.ఎం.అండ్ హెచ్.ఓ.డా. వెంకటి,హౌసింగ్ పి.డి. అశోక్ చక్రవర్తి,బి.సి.ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న,కోటాజీ, ప్రవీణ్, ఇంలియాస్ అహ్మద్,జి.ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కుమార్,కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల అధికారులు,ఆర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం

## నమో యువ రన్ పోస్టర్ ఆవిష్కరించిన వనిపల్లి శ్రీనివాసరెడ్డి ,రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : సేవా పక్షం %–% 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీదు బండ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సేవా పక్షం జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా యువ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 3%ని% నమో యువ రన్ పోస్టర్ ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు సేవా పక్షం 2025 కార్యక్రమాలు ప్రతి బూత్ స్థాయికి చేర్చాలని, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బిజెపి పట్ల నమ్మకాన్ని పెంపొందించాలన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ సేవా పక్షం కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజలకు చేరువ కావడానికి ఒక అవకాశమని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మూల అనిల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శులు దుర్గాప్రసాద్, మణిభూషణ చారి, మాణిక్ రావు, కోశాధికారి కృష్ణంరాజు, సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ కుమార్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, బి జె వై ఎమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ కి చెందిన సబిత కు రూ. 1,48,000/- ,వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ చెందిన మాచర్ల భద్రయ్య రూ. 28,000/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే గాంధీ వివేకానందనగర్ లోని ఆయన నివాసంలో లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుం టున్నారని తెలి పారు. నిరుపేదల ఆరోగ్యం విష యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.



# ప్రీమియా అకాడమీలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రీమియా అకాడమీ జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించి విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనతో మైలురాయిగా నిలిచింది చిన్నారుల కోసం మినీ మరాథాన్ బ్యాలెన్స్ కార్యకలాపాలు అలాగే కుంగ్ ఫూ టేక్వాండో వంటి మాషల్ ఆర్ట్స్ పోటీలు ఆకట్టుకున్నాయి ఇంటర్ హౌస్ ఫుట్‌బాల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లు విద్యార్థుల పోటీ స్ఫూర్తిని పెంచాయి ఈ సందర్భంగా ప్రణవాదిత్య (ఏడవ తరగతి) అంతర్జాతీయ చెస్ పోటీల్లో పదమూడు సంవత్సరాల వయో విభాగంలో ఐదవ స్థానం సాధించగా రిధి సైనాని (మూడవ తరగతి) దక్షిణ మండలపు ఎనిమిదేళ్ల అమ్మాయిల చెస్ ఛాంపియన్‌షిప్‌లో మూడవ స్థానం గెలుచుకుంది అండర్ పదహారు బాస్కెట్‌బాల్ జట్టు ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకుంది నగర స్థాయి స్కేటింగ్ పోటీల్లో అద్వైత (మూడవ తరగతి) బంగారు పతకం జస్వి (పీపీఐఐ) వెండి పతకం సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు టేక్వాండో విద్యార్థులు రెండు బంగారు ఐదు వెండి నాలుగు కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు వీర్ సింగ్ గులాటి (తొమ్మిదవ తరగతి) రెండు బంగారు పతకాలు గెలిచి ప్రత్యేక కీర్తి సాధించాడు ఈ విజయాలు విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత తల్లిదండ్రుల సహకారానికి ప్రతిబింబంగా నిలిచాయి ఈ సందర్భంగా ప్రీమియా అకాడమీ వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సిందూరి రెడ్డి మాట్లాడుతూ విద్యలోనే కాకుండా క్రీడలు సహపాఠ్య కార్యక్రమాలపై కూడా సమాన దృష్టి సారించడం తమ లక్ష్యం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా క్రీడలు పిల్లల శారీరక మానసిక బలాన్ని పెంపొందిస్తాయని ముఖ్యంగా టీమ్‌వర్క్ నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం వంటి జీవన నైపుణ్యాలను నేర్పుతాయని పేర్కొన్నారు ప్రిన్సిపాల్ తృప్తి రావు మాట్లాడుతూ క్రీడలు విద్యలో అంతర్భాగం అవి ధైర్యం సహనశక్తి ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంచుతాయి ప్రతి విద్యార్థికి పాల్గొనే అవకాశాన్ని ఇవ్వడం వారి సామర్థ్యాన్ని వెలికితీయడం క్రమశిక్షణ టీమ్‌వర్క్ నాయకత్వ గుణాలను మైదానంలోనూ బయటా అమలు చేయడం తమ లక్ష్యమని తెలిపారు ఈ వేడుకలు ప్రీమియా అకాడమీ విద్యా క్రీడల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి సాధించాలనే నిబద్ధతను ప్రతిబింబించాయి

# యోగిత ఫౌండేషన్




యోగిత ఫౌండేషన్ సౌమ్య మ్యూజిక్,ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. స్నేహ,యోగిత తదితరులు పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ సూపర్వైజర్స్ కాలనీ కి చెందిన సాయి కిరణ్ కు మంజూరైన ఎల్ఓసి చెక్కును సోమవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న సాయికిరణ్ ఇటీవల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటుండగా ఆర్థిక సమస్యలు రావడంతో ఎల్ఓసికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త మధు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హొలిస్టికేర్ ఫ్యామిలీ వెల్నెస్ సమ్మిట్

## అభ్యాస అంశాలపై ప్రత్యేక సెషన్లు



అమీర్ పేట,మేజర్ న్యూస్:హొలిస్టిక్ చైల్డ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా "హొలిస్టికేర్ ఎ ఫ్యామిలీ వెల్నెస్ సమ్మిట్"ను నిర్వహించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హొలిస్టిక్ చైల్డ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షురాలు అనుపమ దాల్మియా,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హర్షిత సక్సేనా శ్రీవాస్తవ మాట్లాడుతూ ఈ సమ్మిట్‌లో పలు కుటుంబాలు,పిల్లల అభివృద్ధి (చైల్డ్ డెవలప్మెంట్) నిపుణులు,కమ్యూనిటీ సంస్థలు పోషకాహారం,మూవ్మెంట్,మైండ్‌ఫుల్‌నెస్,భావోద్వేగ అభ్యాస అంశాలపై ఆచరణాత్మక సెషన్‌ల కోసం దాదాపు 115 మందికి పైగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమం పీడియాట్రిక్స్ అండ్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ చీఫ్ డాక్టర్ నితిన్ చావ్లా స్వాగతం,సత్కారంతో ప్రారంభమైందన్నారు. ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషలిస్ట్ అండ్ హెల్త్‌కేర్ లీడర్ డాక్టర్ అంకిత ఆర్. చావ్లా,రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ పల్లవి మద్దుకూరి పాల్గొన్న ఫైర్‌సైడ్ చాట్...నివారణ సంరక్షణ,పోషకాహారం,జీవనశైలి సమస్యలను ప్రస్తావించింది,ఆ తర్వాత "ది హొలిస్టిక్ హెల్త్ ఈక్వేషన్ ఇంటిగ్రేటింగ్ న్యూట్రిషన్,ఫిజికల్ యాక్టివిటీ అండ్ మైండ్‌ఫుల్‌నెస్"అనే శీర్షికతో అంజలి డాంగే వి, దేవాషిస్ జెనా,నమ్రతా సాధ్వని లతో ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల కార్యకలాపాలలో నూపుర్ అగర్వాల్ కథ చెప్పడం,స్ప్రింగ్‌అప్ లీడర్‌షిప్ ద్వారా ఎస్ ఈ ఎల్ సెషన్,థింక్‌లెబడ్స్ ద్వారా జర్నలింగ్ వర్క్‌షాప్ ఉన్నాయన్నారు. రష్మి శ్రీవాస్తవ ఆధ్వర్యంలో జుంబా ఎనర్జైజర్,పాయల్ జైన్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ వెల్నెస్ మాస్టర్‌క్లాస్ షెడ్యూల్‌ను పూర్తి చేసింది. అప్పువరల్డ్ లైబ్రరీ,థింక్‌లెబడ్స్,ముక్తిస్ కిచెన్,ఆర్తి అందించిన నేచర్స్ టచ్ ద్వారా స్టాళ్లు,ప్రదర్శనలు కుటుంబాలకు ఆరోగ్యకరమైన అనుభవాన్ని అందించాయన్నారు.

# బౌద్ధనగర్‌లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆదివారం రోజున కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో బౌద్ధనగర్ డివిజన్ కౌసర్ మజీద్, ఏకశిలా మెడికల్ హాల్, అంబర్ నగర్, పలు ప్రాంతాల్లో సోమవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, డిఈఈ తిరుపతి, ఎ.ఈ. లావణ్య తో కలిసి పర్యటించారు. అక్కడ ఉన్న బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీకు ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాబా, రేణుక, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కార్మిక నేత, తెలంగాణ ఉద్యమ కారుడు జి ఎల్లయ్య దశదిన కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొని ఎల్లయ్య చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాధారణ కార్మికుడిగా జీవితం ప్రారంభించి, బీహెచ్‌ఈఎల్ కార్మికులందరికీ ఒక బలమైన గొంతుకగా మారిన ఎల్లయ్య జీవితం ఎంతో మందికి స్ఫూర్తి నిస్తుంది. కార్మిక లోకానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, R.R.DISTRICT AT: L.B. NAGAR**

G.W.O.P No: 42 OF 2025

BETWEEN:

Golconda Ashrith & Others ... Petitioners

And

ALL Concerned ... Respondents

N O T I C E

Please take notice that the above-named petitioners i.e. Master Golconda Ashrith and Golconda Jashwanth filed the above G.W.O. P for appointment of Smt.Golkonda Radha as Guardian for the above said petitioners and their properties mentioned hereunder and the above case is posted on Dt.25–09–2025 for hearing. If any person/s are having any objection they may appear before the Hon'ble Court on 25-09-2025 at 10.30 am either in person or through an advocate, failing which the petition will be heard and determined ex-parte and orders passed accordingly.

SCHEDULE OF PROEPRTY -A

(1) An open Plot No. 60, admeasuring 300 sq. yds., situated in Block No:12 in Raising Hills residential area, Sy.No:113/A, Narayanapur Village and Mondal, Nalgonda Dist, registered before Chandur Sub Registrar NORTH: 30' Feet Road,EAST: Plot No:59, SOUTH: Plot No:61, WEST: 20 feet Road,

SCHEDULE OF PROEPRTY - B

(2) An open Plot Nos. 53, Sy.No:120/1 and 120/2, admeasuring 200 sq. yds., Situated at A.R.C Puram Phase -II, Thakkallapally Village, Yachram Mondal, Ranga Reddy Dist, registered before Ibrahimpatnam Sub Registrar. NORTH: Plot No:52, EAST: 33 feet Road, SOUTH: Plot No:54, WEST: Plot No:64

SCHEDULE OF PROEPRTY - C

(3) An open Plot Nos. 23, Sy.No:147 and 148, admeasuring 166.6 sq. yds, Situated at Peerjadiguda Village, Medipally Mondal, Ranga Reddy Dist, registered before Uppal Sub RegistrarNORTH: Plot No:22, EAST: Plot No:16, SOUTH: Plot No:24, WEST: 25 feet Road

(BY ORDER OF COURT)

**B PANDURANGA REDDY,**
**G NARENDER REDDY,** Advocates
Flat No.402, Sai Bhavana Heights,
Bandlaguda Main Road, Nagole,
Hyderabad – 500 068.
# 9440496521, 9346202874.

**IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, C.C.C., AT HYDERABAD**

O.S. No. 3485 of 2025

Between:

T. Bala Murali Krishna & Others ...Plaintiffs

AND

The Tahsildar, Amberpet Mandal Revenue Office, & All Concerned. ...Defendants

To

THE ALL CONCERNED D-2

Please take notice that the Plaintiffs filed the above suit to declare them as Legal Heirs of Late Smt. T.Kusuma Kumari, in which the Hon'ble Court has directed for issuance of paper notice to ALL CONCERNED (D-2). Thus if anybody having objections in the above matter are hereby called to attend the Hon'ble Court on 23-09-2025 at 10.30 A.M. in person or through Counsel, without fail, otherwise the matter would be decided as per law.

By Order of the Court.

Sd / -

**K.S. PHANI BHASKAR**
ADVOCATE
Off: I Floor, H.No. 4-3-148/1,
Pillar No. 122, Attapur,
R.R. Dist.
(M): 9848138990,
7989606882

# పెన్షన్ల పెంపు అమలు కోసం వికలాంగుల ఆందోళన

## పెన్షన్లు ఇవ్వండి లేకుంటే గద్దె దిగండి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు,పెన్షన్ పెంచి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయక పోతే ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సహాకారంతో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జ్ లక్ష్మణ్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) అధ్యక్షుడు వినయ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు, పెన్షన్ దారులు, మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి ఇస్తామన్న పెన్షన్ వెంటనే ఇవ్వాలని నినాదాలు చేశారు.అనంతరం వారు మల్కాజిగిరి తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం వస్తే పెన్షన్ దారులకు రూ 2 వేల నుంచి రూ 4 వేలకు పెంచి ఇస్తామని హామీనిచ్చిందన్నారు. వికలాంగులకు రూ 4 వేల నుండి 6వేల రూపాయలు ఇస్తామని చెప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా వారు ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని వాపోయారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం వల్లనే తాము పెన్షన్ లు సాధించుకున్నామని చెప్పారు. పెంచిన పెన్షన్ అమలు కోసం ఆయన ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు దాదాపు కోటి మంది ఉంటారని, వారి కుటుంబ సభ్యులతో కలుపుకుంటే 2 కోట్ల మంది వరకు రాష్ట్రంలో ఓటర్లు ఉన్నారని తెలిపారు. పెంచి ఇస్తామన్న పెన్షన్లు దసరా వరకూ ఇవ్వక పోతే, రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంజే ఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చల కూర సురేష్,కలు మూరి వెంకటేష్, గజ్జెల్లి రామచందర్, వీహెచ్ పిఎస్ నాయకులు బి.రజిత, ఎం.వెంకటేష్, రాము యాదవ్, ఎస్.గణేష్, ఆర్.మల్లేష్,కె బి. జయహరి,కౌసర్ బేగం, షహీన్,హరిత, ఈశ్వర్ గౌడ్,.మున్ని తదితరులు పాల్గొన్నారు

## చెత్త రోడ్లపై వేస్తే కఠిన చర్యలు : ఎస్సార్ నగర్ ఏసీపీ రాఘవేంద్ర రావు



అమీర్ పేట,మేజర్ న్యూస్:నగరం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎస్సార్ నగర్ ఏసీపీ రాఘవేంద్ర రావు తెలిపారు.ఈ విషయమై ఆయన సోమవారం మాట్లాడుతూ చెత్తను రోడ్లపై కాకుండా జీహెచ్ఎంసీ సూచించిన ప్రదేశాల్లోనే వేయాలని అన్నారు.అలా చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్లపై చెత్త వేసే వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి కేసులు నమోదు చేయడమే కాకుండా,వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు.హైదరాబాద్‌ను చెత్త రహిత నగరంగా మార్చాలనేది పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ల మీద చెత్త వేసిన 8 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా,ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధించారని ఏసీపీ తెలిపారు.మొదటిసారి,రెండోసారి జరిమానాతో సరిపెట్టినా,పదే పదే రోడ్లపై చెత్త వేసే వారికి న్యాయస్థానం కనీసం 8 రోజుల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.మన నగరాన్ని శుభ్రంగా,సురక్షితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు .పరిసరాల పరిశుభ్రతను ప్రజలు తమ బాధ్యతగా భావించడమే కాకుండా ఆచరణలో కూడా పాటించాలని కోరారు.

## నాగార్జున కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. కురుస్తున్న వర్షాల మూలంగా ఏర్పడే డ్రైనేజీ సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సంబందిత జిహెచ్ఎమ్‌సి అధికారులకు తెలిపారు. కాలనీలో మురుగునీరు రహదారుల మీదికి రాకుండా, వర్షపు నీరు నిలవకుండా చూడాలని సూచించారు. కార్పోరేటర్‌తో పాటు జిహెచ్ఎమ్‌సి అధికారులు రఫి, రాజగోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ భవ్య, కాలనీ వాసులు పాలొగన్నారు.

# గీతంలో ఇంజనీర్స్ డే వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కోగన్, గిట్ హబ్ కమ్యూనిటీ, ఇన్నోవేషన్ సెంటర్, కాడ్ ఏఐ విద్యార్థి విభాగాలు (క్లబ్ లు)సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను సంయుక్తంగా నిర్వహించాయి. అభ్యాసం, ఆవిష్కరణ, వినోదాల మేలు కలయిగా సాగిన ఈ ఉత్సవాలను వర్ధమాన ఇంజనీర్లను ప్రేరేపించేలా నిర్వహించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా, ఆయా క్లబ్ లు ఇంజనీర్స్ ఎక్స్ పోను నిర్వహించి, గీతం హైదరాబాదు ప్రాంగణంలోని విద్యార్థుల నుంచి వినూత్న ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను విజయవంతంగా ప్రదర్శించారు. అధునాతన సాంకేతికతలను తెలుసుకోవడానికి, విద్యార్థి ఆవిష్కర్తలతో సంభాషించడానికి, వారి చాతుర్యం నుంచి ప్రేరణ పొందేందుకు ఈ ఎక్స్ పో ఒక వేదికను అందించింది.ఈ వేడుకలలో భాగంగా, ఎల్ఎస్ఈజీ లో లీడ్ ఇంజనీర్ ఖాజా మొయినుద్దీన్ మొహమ్మద్ 'క్యాంపస్ నుంచి కార్పొరేట్ వరకు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆయన ప్రసంగంలో, కార్యాలయ సంసిద్ధత, కెరీర్ వృద్ధి, కళాశాల జీవితం నుంచి కార్పొరేట్ ప్రపంచానికి విజయవంతంగా మారడంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన వ్యక్తిగత ప్రయాణం నుంచి కొన్నింటిని వివరిస్తూ, విద్యార్థులను ప్రేరేపించారు. ముఖ్యంగా అనుకూలత, నిరంతర అభ్యాసం, పట్టుదల యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.ఈ వేడుకలు ఇంజనీర్ల వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి, సహకరించడానికి, భవిష్యత్ వృత్తిపరమైన సవాళ్లకు సిద్ధం కావడానికి ప్రోత్సహించాయి.

## శ్రీ విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞంకు హాజరుకండి

### కౌలె జగన్నాథంకు అయ్యప్ప కాలనీ శ్రీ మద్ విరాట్ విశ్వ బ్రాహ్మణ సంఘం వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ మద్ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం అయ్యప్ప కాలనీ బండ్లగూడ వారి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ బుధవారం అయ్యప్పకాలనీ బండ్లగూడలోని వినాయక మండపంలో శ్రీ విరాట్ విశ్వకర్మ మహా యజ్ఞం ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ ఉత్సవ కార్యక్రమానికి విశ్వకర్మలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మేరకు సోమవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లోని అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో మాహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాధంను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీ మద్విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞం ఈనెల 17న వాడ వాడలా వైభవంగా జరుగుతాయని, అందులో భాగంగా బండ్లగూడ అయ్యప్ప కాలనీలో జరిగే మహాయజ్ఞంలో విశ్వకర్మ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కౌలె జగన్నాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మద్ విరాట్ విశ్వబ్రాహ్మన సంఘం అధ్యక్షులు కొంపోజు నరహరిచారి, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి, సంఘం ప్రధాన కార్యదర్శి మొల్లెటి లక్ష్మి జగదీశ్వరి, కాలనీ అధ్యక్షులు నామోజు నర్సింహ్మాచారి, కోశాధికారి శ్రీ రామదాసు కృపాచారి, కొంపోజు జంగాచారి, శశికళ, రాజుచారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము

### విశ్వకర్మలు పెద్ద ఎత్తున పాల్గొని యజ్ఞ మహోత్సవాన్ని జయప్రదం చేయాలి సంఘం గౌరవాధ్యక్షులు రాగిఫణి సతీష్ చారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటి - 2025 హయత్‌నగర్ స్వర్ణకార సంఘం వారి ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షులు రాగిఫణి సతీష్‌చారి తెలిపారు. ఈనెల 17వ తేదీ హయత్‌నగర్ వినాయకనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న ఈ మహోత్సవ కార్యక్రమంలో హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ మండలాలు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిదిలోని విశ్వకర్మ స్వర్ణకార కుటుంబ సభ్యులందరూ పాల్గొంటారని వారు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉత్సవ బ్రోచర్‌ను సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ కమిటి అధ్యక్షులు కందుకూరు ఉదయ్‌చారి, యజ్ఞ కమిటి ప్రధాన కార్యదర్శి కొండోజు ప్రవీణ్‌చారి, కోశాధికారి సంతోష్‌చారి, ఉపాధ్యక్షులు చేపూరి యాదగిరిచారి, కొల్లోజు బ్రహ్మాచారి, గుడికందుల బ్రహ్మాచారి, హయత్‌నగర్ స్వర్నకార సంఘం అధ్యక్షులు కొండోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కమ్మదనం సంతోష్‌చారి, కోశాధికారి చెన్నోజు కేశవచారి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ వినాయక కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమ ంలో ఏఈ హేము నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నాగేశ్వరరావు, రాజశేఖర్, రాంబాబు, వీరేష్, చారి, అమిత్, యాదిరెడ్డి, రమణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నృత్యదీక్షాలయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు





రవీంద్ర భారతి , సెప్టెంబర్ 14 : నృత్యదీక్షాలయ- ది గేట్వే ఆఫ్ కూచిపూడి ఆధ్వర్యంలో నృత్యార్పణం పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో నిర్వహించారు. ముందుగా రంగపూజతో ప్రారంభమై, గణేశ కౌత్వం, జగదానందకారక, జతిస్వరమ్, శంకరి (8వ కామాక్షి నవావరణ కృతి), కొలువైతివా, శ్రీశ పద్మనాభ, అష్టలక్ష్మి వంటి అద్భుత నృత్య ప్రదర్శనలతో కొనసాగి రామచంద్రాయ (మంగళం) తో ముగిసింది. ప్రతి ప్రదర్శనలో భక్తి, క్రమశిక్షణ, కూచిపూడి శాశ్వత సౌందర్యాన్ని ప్రతిబింబించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళారత్న డా. సత్యప్రియ రమణ, కాత్యాయని పాల్గొని యువ కళాకారులను అభినందించారు. ఎస్.వి.కె.వి.పీ. దీక్షితులు (నట్టువాంగం), డి.ఎస్.వి శాస్త్రి (వోకల్), రాజగోపాలాచారి (మృదంగం) ఆర్. దినకర్ (వయలిన్), వి.బి.ఎస్. మురళి (ఫ్లూట్), కె. శశిధర్ (వీణ) కె. జయకుమారాచార్య (ఎఫెక్ట్స్) వాయిద్య సహకారాన్ని అందించారు.

# వివరణ్ మాస పత్రికను ఆవిష్కరించిన కేంద్ర మంత్రులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిందీ ప్రచార సభ హైదరాబాద్ ద్వారా వెలువడే "వివరణ్" మాస పత్రికకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపద్యంలో స్వర్ణోత్సవ సందర్భంగారూపొందించిన ప్రత్యేక సంచికను కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖ రాజ్ బాషా విభాగ్ ద్వారా గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్జాతీయ స్థాయిలో నిర్వహించిన హిందీ భాషా దినోత్సవం, ఐదవ అఖిల భారతీయ రాజ్ బాషా సమ్మేళనకార్యక్రమంలో ఆవిష్కరించారు. అతిథిగా హాజరైన కేంద్ర చట్ట, న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్యసభ సభ్యులు దినేష్ శర్మ, రచయిత, శాస్త్రవేత్త డా? ఆనంద్ రంగనాథ్, కేంద్ర హెూరీం మంత్రిత్వ శాఖ రాజ్ బాషా విభాగ్ సెక్రటరీ అంశూలీ ఆర్యా, జాయింట్ సెక్రటరీ మీనాక్షి జోలీ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజ్ బాషా విభాగం అధికారులు హిందీ ప్రచార సభ హైదరాబాద్ద్వారా 90 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న హిందీ భాషా ప్రచార కార్యక్రమములను, హిందీ ప్రచార సభ వివరణ్ పత్రిక ఆరంభించి విజయవంతంగా యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందీ ప్రచారసభ హైదరాబాద్జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి, అధ్యక్షుడు ప్రొ? చంద్రదేవ్ కప్ తో కూడిన ప్రతినిధుల బృందానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్ బాషా వివిధ విభాగాల అధికారులు, జాయింట్ డైరక్టర్ రాజేష్కుమార్ శ్రీ వాస్తవ్, అసిస్టెంట్ డైరక్టర్ భావనా సక్సెనా, డిప్యూటీ డైరక్టర్ రఘువీర్ శర్మ, హిందీ ప్రచారసభ పరీక్ష సంచాలకులు సురేష్ పురీ, విశేష అధికారి శృతికాంత్ భారతి, న్యాయ సలహాదారులు జె. వెంకటరామ్ నరసింహా రెడ్డి,సి. గోపాల్, ఆఫీసు సెక్రటరీ వెంకటేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**27ఏళ్ల తరువాత కలుసుకున్న 1997- 98 బ్యాచ్ మిత్రులు**

**అలనాటి తీపి గుర్తులు నెమరేసుకొన్న స్నేహితులు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హాయ్ రవి, హాయ్ ఉమా, హాయ్ మామ, లక్ష్మి ఎలా ఉన్నావ్, శ్రీదేవి బాగున్నావా, ఏరా బాబాయ్ ఎట్లున్నావ్, హాలో పావని, ఎలా ఉన్నారు ఫ్రెండ్ అంటూ ఆప్యాయంగా పలకరించుకున్న మధుర క్షణం కూకట్ పల్లి పరిధిలోని పి ఎన్ ఎం హైస్కూల్ లో ఆదివారం చోటు చేసుకుంది. 1997-98 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హెూటల్ వైష్ణవి గ్రాండ్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. 27 ఏళ్ల తరువాత విద్యార్థులు అందరూ ఒకే వేదిక పై కలుసుకోవడం తో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా తాము చదివిన పాఠశాల కు వెళ్లి వారి చివరగా కూర్చున్న క్లాస్ రూమ్ లో బెంచీలపై కూర్చొని ఒక్కసారి గా చిన్నతనం లోకి వెళ్లి తమ మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. చిన్నతనం లో చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఒకరి తరవాత ఒకరు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి వివరించుకొని ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్న పిల్లల్లా సరదాగా కాసేపు గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మనం ఎంత ఎదిగినా ఆనాటి రోజులు, ఆ జ్ఞాపకాలు మన నుండి దూరం కావని, ఇలాగే అప్పుడప్పుడు కలుసుకొని మంచి చెడులు పంచుకోవాలని, మనం చదివిన పాఠశాల, కళాశాలల అభివృద్ధిలో కొంత భాగస్వామ్యులు కావాలన్నారు.

# రోడ్డు, కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేస్తా : కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉప్పరిగూడ రాజనగర్ కాలనీ, పిట్టల బస్తీలో పెండింగ్ లో ఉన్న రోడ్డు, కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన, అధికారులతో కలిసి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరగూడ రాజనగర్, పిట్టల బస్తీ తదితర కాలనీలలో పర్యటిం చారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షా నికి జలమయమైన ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 600 ఎంఎం డయా పైప్ లైన్ పనులు త్వరలోనే ప్రారం భిస్తామని తెలిపారు. స్థానికులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, కాంగ్రెస్ నాయకులు ఉమేష్ సింగ్, కిషోర్,ఎం డి మజీద్, కాలనీవాసులు నరసింగరావు శ్రీధర్ రెడ్డి, బుచ్చిరాములు, గోపీనాథ్, గోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లా కృపతో అందరూ సంతోషంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ముస్లిం సోదర సోదరీమణులు అల్లా కృపతో సుఖ సంతోషా లతో జీవించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం రాత్రి మౌలాలి గుట్ట వద్ద అమిత్ భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మిలాద్ ఉన్ నబీ ఉత్సవా'నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని, ఆయన సూచించిన బోధనలనూ అనుసరించి లక్ష్యాలను చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, బి కే శీను, మౌలాలి 138 డివిజన్ పోతుల వినోద్ యాదవ్, వివిధ డివిజన్ ప్రెసిడెంట్ లు సంపత్ గౌడ్, యూసుఫ్, సీనియర్ నాయ కులు మజర్ బాయ్, వెంకన్న, ఆశ, మైము దా, ఫారుక్, ముక్తార్, సలీం, షకీల్ స్వరాజ్, ఫైజల్, నరసింహ, మల్లేష్, శ్రీనివాస్, బాల రాజ్ యాదవ్, అరుణ్, మహ్మద్, అజయ్, లక్ష్మణ్, హరీష్, నాని, అరవింద్, అభిలాష్, భరత్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎస్సీ సెల్ సమావేశం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఎల్లారెడ్డిగూడలోని పీజేఆర్ కమ్యూనిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ రాంచందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ ఎస్సీ సెల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఉప ఎన్నికల్లో హస్తం జెండా రెపరెపలాడేలా ఎస్సీ సమాజం ఏకతాటిపై నిలవాలని, పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నామని, ప్రతి బూత్ కమిటీ సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.ఎస్సీ సెల్ చైర్మన్గా నియమితులైన బోడ రాంచందర్ను అంజన్కుమార్యాదవ్, మాజీ ఎంపీ అజారుద్దీన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వనం సంగీత, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, వనం శ్రీనివాసయాదవ్, కిరణ్ యాదవ్, మనోజ్ యాదవ్, చిన్నా ముదిరాజ్, ప్రసాద్ యాదవ్ లతో పాటు పలు డివిజన్ల ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# 17న మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అఖిల భారతీయ తెరాపంత్ యువక్ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 17న మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ రమేష్ డాగ్ , ప్రధాన కార్యదర్శి అమిత్ నహతా, నేషనల్ ఇన్చార్జ్ హితేష్ బాండియా, నేషనల్ పోయి ఇంచార్జ్ సౌరబ్ పట్వారి లు మాట్లాడారు. దేశవ్యాప్తంగా మూడు లక్షల యూనిట్స్ రక్త సేకరణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో 100కు పైగా శిబిరాల ఏర్పాటుతో, నగరంలో సాలార్జంగ్ మ్యూజియం, గోల్కొండ ఫోర్ట్, ఎయిర్పోర్ట్ ఈ టి సి వంటి ప్రధాన కేంద్రాలలో రక్త సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ రక్తదాన అమృత మహోత్సవం 2.0 ను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్త సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం

## మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలకు తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలకు హాజరు కావాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ ప్రతినిధి బృందం సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు. 2025 సెప్టెంబర్ 22న సాయంత్రం శంషాబాద్‌లోని క్లాసిక్ కన్వెన్షన్ 3 లో 5149వ మహారాజా అగ్రసేన్ జయంతి వేడుకలు జరుగుతాయని సీఎం కు వారు వివరించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ చేపట్టిన వివిధ కార్యక్రమాలను కూడా ఆయనకు ప్రతినిధి బృందం తెలిపారు. సమయం కుదిరితే ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా , సలహాదారులు బద్రి విశాల్ బన్సాల్, హరీష్ గుప్తా , సంజయ్ గుప్తా , యస్వావి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ, దేశంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఎల్లప్పుడూ తన సేవలను తను, మన, ధన రూపంలో మనస్ఫూర్తిగా అందించిందన్నారు. 1998లో గుజరాత్‌లో విధ్వంసకర తుఫాను, 1999లో ఒడిశాలో భయంకరమైన తుఫాను, 2004లో తమిళనాడులో సునామీ మహావిపత్తు, 2013లో కేదార్‌నాథ్‌లో వినాశకరమైన మేఘ విస్ఫోటనం, 2020లో కరోనా మహమ్మారి సమయంలో, సంస్థ సభ్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, అసంఖ్యాకమైన ప్రజలకు ఆహారం, మందులు, రక్తం, ఆక్సిజన్ యంత్రాలు మొదలైనవి అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో మరపురాని ధైర్యాన్ని ప్రదర్శించారని ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యకలాపాలను సజావుగా కొనసాగించడానికి అగర్వాల్ సమాజ్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 'శక్తివంతమైన సమాజం మరియు ఉజ్వల భవిష్యత్తు' కోసం తన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అనిరుధ్ గుప్తా వెల్లడించారు.సంస్థ కేంద్ర కమిటీ, శాఖలు ఏటా మహారాజా అగ్రసేన్ జీ జయంతి, హోలీ మిలన్, అన్నకూట్ దీపావళి స్నేహ మిలన్, సావన్ కీ సైర్, కవి సమ్మేళనం, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, వాణిజ్య ప్రదర్శనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నారీ శక్తి మహిళా ఉత్సవ్ వంటి భారీ కార్యక్రమాలను నిర్వహిస్తాయని, ఈ కార్యక్రమాల్లో సమాజంలోని సభ్యులందరూ సమాన భావంతో పాల్గొంటారని అనిరుధ్ గుప్తా వివరించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ 1998వ సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్‌లో స్థాపించబడింది. దీని ముఖ్య ఉద్దేశ్యం అగర్వాల్ సోదరులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారిని సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా, వాణిజ్యపరంగా, ఆర్థికంగా బలోపేతం చేయడం, అలాగే రోజువారీ సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, సామాజిక దురాచారాలను నిర్మూలించడం అన్నారు.

# పెరిగిన ధరల ప్రకారం డీఏ ఇవ్వాలి

## కోల్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పెరిగిన ధరల ప్రకారం డీఏ ఇవ్వాలని కోల్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కల్వల లక్ష్మణ్, సర్వజిత్ కోదార్, మహేశ్వర్ లు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 1 లక్ష 20 వేల పైగా విశ్రాంత ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. పెన్షన్ తక్కువ ఉండడం వల్ల వైద్య సౌకర్యాలు లేక లక్ష మంది పైగా పెన్షన్ దారులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం డీఏ పెంచినప్పుడల్లా ఈపీఎఫ్ పెన్షనర్స్ కు పెరుగుతుందని, కానీ సీఎంపీఎస్ పెన్షనర్స్ కు పెరగడం లేదని చెప్పారు. నెలకు కనీస పెన్షన్ పదివేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాలపై బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు గనుల సీఎండీ ప్రసాద్ లకు పలుమార్లు కలిసి వినతి పత్రం అందజేశామని వివరించారు. కానీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కోల్ ఇండియా సీఎండీ పీ.ఎం ప్రసాద్ ల నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కేంద్రమంత్రి క్యాంపు ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ప్రముఖ పర్యావరణ వేత్త డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఓజోన్ పొరను రక్షించుకోవడం మనందరి బాధ్యత అని అదే లేకపోతే ఈ భూమిపై జీవం అన్నదే ఉండదని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్. వి. బాలకృష్ణ రెడ్డి అన్నారు.సోమవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్తు వాడకాన్ని పెంచడం ద్వారా భూతాపాన్ని తగ్గిస్తూ... ఓజోన్ పొరను కాపాడేందుకు వీలవుతుందని అన్నారు. జీవరాశి మనుగడ పరోపకారణం ఓజోన్ అని ఈ పొర లేకపోతే.... భూమి అగ్నిగోళంగా మండుతూ ఉండేదని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అక్తేర్ అలీ మాట్లాడుతూ ఓజోన్ పొర రేడియేషన్ను గ్రహించడం ద్వారా భూమిపై మన జీవితాన్ని కాపాడుతుందని ఇది మొత్తం బోగోలాన్ని కప్పి ఉంచుతుందని వివరించారు . ఈ సందర్భంగా ప్రముఖ పర్యావరణవేత్త గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా పర్యావరణ పరిరక్షణకై, ఓజోన్ పొర రక్షణకై ర్యాలీలు, శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాల ద్వారా, ప్లాస్టిక్ నివారణకై కృషి చేస్తున్న డాక్టర్ లయన్. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఈ సందర్భంగా ఉత్తమ పర్యావరణ వేత్త అవార్డు 2025 శాలువా,పూలమాల, జ్ఞాపక, ప్రశంసాపత్రాన్ని ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు. ఈనెల 24వ తేదీన అమెరికా న్యూయార్కు చెందిన క్లైమేట్ గ్రూప్ సంస్థ నుండి గ్లోబల్ గ్రీన్ మెంబర్ అవార్డు 2025 ఎంపిక చేసినందుకు అతిథులు డాక్టర్ గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. రాజ్ నారాయణ ముదిరాజ్ ఈ సందర్భంగా డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఒక సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీ కోమటిరెడ్డి అభిషేక్ రెడ్డి కోఆర్డినేటర్లు శ్రీ జి వేణుగోపాల్, శ్రీ బిచ్చు కారి సూర్య, శ్రీ ఘన్ శామ్ తదితరులు ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుంది: ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుంది అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.సూపర్ వైజర్స్ కాలనీకి చెందిన రవికిరణ్ కిడ్నీలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నా కారణంగా, ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేశారు.దానికి రూ.1.75 లక్షల ఎల్ఓ సీ చెక్కు మంజూరు కావడం తో, జరిగింది. సోమవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని, పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ పాల్గొన్నారు.

## బిజెవైఎం రాష్ట్ర నూతన అధ్యక్షుడు గణేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షులు పవన్‌కుమార్, కన్వీనర్ జై సాయి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన గణేష్‌ను రంగారెడ్డి జిల్లా బారతీయ యెవ మోర్చా అధ్యక్షులు పవన్‌కుమార్, జిల్లా కన్వీనర్ జై సాయిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పార్టీ పటిష్టతతో పాటు, యువజన, విధ్యార్ధి సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆదివారం రాత్రి మౌలాలి అంబేద్కర్ చౌరస్తాలో మైనారిటీ నేత మహ్మద్ ఉస్మాన్, జోయబు ద్దీన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు గున్నాల అరుణ్ గౌడ్, వంశీ ముదిరాజ్, కాంటేకార్ మహేష్, రజా అలీ తదితరులు హజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుల ఆధ్వర్యంలో గౌరవ అతిథుల ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.




మౌలాలి జెడ్ పీ హెచ్ ప్రభుత్వ పాఠశాల లో సోమవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

## హిందూ ధర్మాన్ని,ధర్మ సిద్ధాంతాన్ని ఆచరించాల్సిందే : బ్రహ్మశ్రీ గరిక పాటి నర్సింహరావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేశంలో హిందూ ధర్మం చాలా గొప్పదని, ఎవరైనా హిందూ ధర్మాన్ని,ధర్మ సిద్ధాంతాన్ని ఆచరిం చాల్సిందేనని ప్రముఖ ప్రవచకులు, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నర్సింహారావు అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరిం చుకుని స్వపక్ష ఉత్సవాలలో భాగంగా ఆది వారం సాయంత్రం మల్కాజిగిరి లక్ష్మీసాయి గార్డెన్ లో 'స్వధర్మే నిధనం శ్రేయః' ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. దేశమే దేహం - ధర్మమే ప్రాణం పేరిట భక్తులకు ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగాడాక్టర్ గరికపాటి నర్సింహారావు తన ప్రవచ నాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం ఇస్తున్న ఉచితాలకు అలవాటు పడకుండా, స్వశక్తితో ప్రతిఒక్కరు ఎదగాలని సూచించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మీకోసం నేనున్నానని చెప్పి అండగా నిలిచే గొప్ప నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని కొనియాడారు. హిందూ ధర్మమే గొప్పదన్నారు. ప్రపంచంలో నే హిందూ మతాన్ని మించిన మతం మరొ కటి లేనేలేదన్నారు. మనం స్వదేశీ వస్తువుల నే కొనాలని, పాడిపంట అన్నీ మనవేనని మనం లేనిదే డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ అని వారు ప్రశ్నించారు. మన దేశ సాంప్రదాయాల ను ఇతర దేశాలు మెచ్చుకుంటున్నాయని తెలిపారు. వాటిని మన పిల్లలకు తెలియజే యాల్సిన అవరసం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, వినాయక్ నగర్, మౌలాలి డివిజన్ ల కార్పొరేటర్లు ఉరపల్లి శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి,గున్నాల సునీతయాదవ్, బీజేపీ సీనియర్ నాయకు లు వి.రాంబాబు, వడ్డీ సుబ్బారావు, ప్రభు గుప్తా, వాసం శెట్టి శ్రీనివాస్, జీడి బాలచందర్ గౌడ్, న్యాయవాదులు ప్రసన్నకుమారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో వరద ముంపు సమస్య పరిష్కరించాలి

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మౌలాలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వరద ముంపుకు గురవుతున్నాయని నివారణ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణికి ఆమె హజరై, డిసి సఖియా సుల్తానాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పలు కాలనీలలో తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. సంతోషిమానగర్ డీమార్ట్ వెనకాల ఉన్న వీధుల్లో మోకాళ్ళ లోతు నీళ్లు రావడంతో రాత్రంతా వరద నీటిలోనే స్థాని కులు గడిపారని తెలిపారు. అదే విధంగా సుభాష్ నగర్, సాధుల్లానగర్ లో కూడా ఇదే పరిస్థితిని ప్రజలు ఎదుర్కొన్నారని వివరిం చారు. యుద్ధ ప్రాతిపదికన ఈ కాలనీలలో ముంపు నివారణ కోసం పనులు మొదలు పెట్టాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ డిసి జకియా సుల్తాన్, ఈఈ లక్ష్మణ్ లను కోరారు. ఈ కార్యక్రమంలో సంతోషిమానగర్ కాలనీ వాసులు ఫాతిమా, లక్ష్మీ, విజయ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎంబీజే 'తరాష్' వజ్ర పొల్కీ ఆభరణాల ప్రదర్శన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ ఆభరణాల రంగంలో అగ్రగామి ద హౌస్ ఆఫ్ ఎంబీజే "తరాష్" పేరిట ప్రత్యేక కలెక్షన్‌ను ఆవిష్కరించింది. జైపూర్‌కి ప్రత్యేకత కలిగిన పొల్కీ, వజ్రాభరణాల అద్భుత సంపుటిని ఈనెల 16, 17 తేదీలలో హైదరాబాదులోని పార్క్ హయత్ హోటల్‌లో ప్రదర్శనకు తీసుకురానున్నారు.

రాజస్థాన్ సంపదైన అసలైన పొల్కీ ఆభరణాలను సొంత గృహకార్మికుల చేతుల మీదుగా రూపొందించి, రాబోయే పండుగ, వివాహ సీజన్‌కు అనుగుణంగా ఈ కలెక్షన్‌ను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. విజయదశమి సందర్భంగా ప్రత్యేక ఆభరణాలను కూడా ఇందులో చోటు కల్పించారు. వజ్రాలు, పచ్చలు, మాణిక్యాలు, పగడాలు, ముత్యాలతో అద్భుతంగా అలంకరించిన ఈ ఆభరణాలు రాజసంగా కనిపించేలా తీర్చిదిద్దబడ్డాయి. కడలు, భారీ చోకర్లు, చెవిపోగులు, కాక్‌టెయిల్ రింగులు, బ్రాస్లెట్‌లు, చంద్‌బాలీలు, పీకాక్ కడలు వంటి విభిన్న రూపకల్పనలతో సంప్రదాయం ఆధునికత సమ్మేళనంగా రూపొందించారు. 1897 నుంచే రాజకుటుంబాల కోసం ఆభరణాలను తయారుచేస్తున్న ఎంబీజే నిపుణ కార్మికుల నైపుణ్యం ప్రతీ ఆభరణంలో మెరవడం విశేషం. మీనాకారీ కళాకృతులు ఇందులో మరో అందాన్ని చేర్చాయి. "భారతీయ వివాహం రాజస్థాన్ పొల్కీ ఆభరణాల్లేక అసంపూర్ణం. అందుకే హైదరాబాద్‌లో అతి పెద్ద పొల్కీ, వజ్ర కలెక్షన్‌ను తీసుకొస్తున్నాం" అని ఎంబీజే మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సోనీ తెలిపారు. "ఈ సంవత్సరం అరుదైన కొలంబియన్, జాంబియన్ ఎమరాల్డ్స్, మోజాంబిక్ రూబీలు ఉపయోగించి సరికొత్త ఆభరణాలను రూపొందించాం" అని మరో మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ సోనీ వెల్లడించారు. 1897లో ఆరంభమైన ద హౌస్ ఆఫ్ ఎంబీజే ప్రస్తుతం కోల్‌కతా, జైపూర్‌లో అద్భుతమైన షోరూమ్‌లతో పాటు ప్రపంచవ్యాప్తంగా తమ అద్భుత ఆభరణ ప్రదర్శనలతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

## ఆశ వర్కర్లకు పెండింగ్ బకాయిలను చెల్లించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆశ వర్కర్లకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి హజరై డీసీ జకియా సుల్తానాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం నిర్వహించిన సమగ్ర సర్వే లో పాల్గొన్న ఆశ వర్కర్లకు ఇప్పటి వరకు రూ 10,000 చెల్లించ కపోవడం శోచనీయమన్నారు. వెంటనే వారికీ బకాయిలు చెల్లించాలని దీనికి డీసీ, ఎలక్షన్స్ సెల్ అడిషనల్ కమీషనర్ మంగ తయారు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా మల్కాజిగిరిలోని పలు ప్రదేశాలను పార్కుల క్రింద అభివృద్ధి చేయాలని కోరారు. కానీ టౌన్ ప్లానింగ్ వారి సహకారం లేకపోవడం వల్ల అభివృధి పను లు ఆగిపోయాయని తెలిపారు..వెంటనే సంబంధిత శాఖలకు కావాల్సిన అనుమ తులు ఇవ్వాలని కార్పొరేటర్, టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు హేమలత, వసంత, జయశ్రీ, సుల్తానా, లక్ష్మి, సంజీవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో.... రిఫ్రిజిరేటర్, వాటర్ డిస్పెన్సర్ వితరణ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంగారెడ్డి శ్రీ వైకుంట పురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి 308 లీటర్ల డబల్ డోర్ రిఫ్రిజిరేటర్ తో పాటుగా వాటర్ డిస్పెన్సర్ ను వితరణగావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామివారి అలంకరణకు ఉపయోగపడే పూలమాలలు, తులసి మాలలు ఉంచడానికి ఈ రిఫ్రిజిరేటర్ ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. వచ్చిన భక్తులకు నీటి సౌక ర్యం కల్పన కోసం వాటర్ డిస్పెన్సర్ ఇవ్వడం జరిగిందన్నారు. రిఫ్రిజిరేటర్ ను గన్ రాక్, సికింద్రాబాద్ లో ఉండే శ్రీ కీరాసింగ్, వాటర్ డిస్పెన్సర్ తుక్కుగూడలో ఉండే జే. అన్నపూ ర్ణ ఇచ్చారని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర ఆల య నిర్మా ణ కర్త, ఉచిత వేద పాఠశాల నిర్వ హిస్తున్న శ్రీశ్రీశ్రీ వరదాచార్యులు, సంగారెడ్డి ప్రముఖ హాస్పిటల్స్, సిటీ హాస్పిటల్, పద్మా వతి హాస్పిటల్, నిహార్ క్లినిక్ ఓనర్ గందెమల్లె రాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. తాము చేసే సేవా కార్య క్రమాలకు తమ స్వంత డబ్బులతో పాటు, పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజే స్తుంటారని ఆయన చెప్పారు. దాతలు తమకు అందించే ఆర్థిక సహాయం, వారి తరపున అనాధ ఆశ్రమాల పిల్లలకు, పెద్దల భోజనాని కి, బట్టలకు, ఆరోగ్య సంబంధ విష యాలకు వినియోగిస్తామన్నారు. ప్రాథమిక అవసరాలు సరిగా లేని వారు ఎంతో మంది ఉన్నారని, దాతలు అందజేసే సహాయం దివ్యాంగులకు, అనాధలకు ఉపయోగపడే విధంగా తాము సేవా కార్యక్రమాలు నిర్వహి స్తామని ఆయన తెలిపారు. ఈ సత్ కార్యా లకి మరింత మంది దాతలు ముందుకు వచ్చి, తమ వంతు ఆర్థిక సహాయం చేసి, ఈ సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగస్వా మ్యం కావాలని డాక్టర్ కామేశ్వరరావు కోరారు.




### ది చెన్నై సిల్క్స్,శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవం

కూకట్ పల్లి మేజర్ న్యూస్: ది చెన్నై సిల్క్స్ ,శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తొమ్మిదవ వార్షికోత్సవాన్ని, దసరా , దీపావళి పండుగ లను పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్, లేడీస్ వేర్, చిల్డ్రన్స్, మెన్స్ వేరితోపాటు వివిధ వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, 50% ప్రత్యేక డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే దసరా దీపావళిని వరకు ఫెస్టివల్ కలెక్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహ దీపట్నంలో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ పబ్లిక్ రిలేషన్ యోగానంద శర్మ ఏజీఎం రవికాంత్ తోపాటు పాల్గొన్నారూ.





అన్ని పండుగలు సోదరభా వంతో శాంతియుతంగా జరుపుకోవాలని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సీఐ కెవి. సుబ్బారావు, ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలు మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ చున్ను పాషా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు, ముత్తు యాదవ్ ఎస్సైలు మల్లేష్ , మన్యంలను చున్ను పాషా వారిని శాలువాతో సత్కరించారు. కూకట్ పల్లి మేజర్ న్యూస్:

# పోరాటాలకు పెట్టింది పేరు సిపిఐ పార్టీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: పేదలు, బడుగు బలహీన వర్గాల తరపున కొట్లాడేందుకు పెట్టింది పేరు అని ఆ పార్టీ నాయకులు అన్నారు. సిపిఐ హయత్ నగర్ కార్యదర్శి కొప్పుల సరిత ఆధ్వర్యంలో సోమవారం హయత్ నగర్ ఆర్టీసీ డిపో ఆవరణలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిటి శేఖర్ రెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది పేదలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించి, భూమిని పంచి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు మత్రి శోభన్, కర్నె సుజాత, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆమనగంటి వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, వివిధ శాఖా కార్యదర్శులు సౌజన్య, అరుణ, సౌజన్య, గూని శోభ పారిజాత,యమునా, సుమతి, అనిత, శివ జ్యోతి, ఆదిలక్ష్మి ప్రజా సంఘాల నాయకులు ప్రజానాట్యమండలి పార్టీ శ్రేణులు సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకల రిహార్సల్‌ను పరిశీలించిన రాష్ట్ర డిజిపి. డా.జితేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించే ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్ అధికారులను సూచించారు. సోమవారం ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్, విద్యుత్ శాఖ ఎం.డి. ముష్రాఫ్ అలీ, ప్రోటోకాల్ జాయింట్ సెక్రెటరి శివ లింగయ్య,సమాచారా శాఖ రాష్ట్ర కమీషనర్ సిహెచ్. ప్రియాంక,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతోకల్సి పబ్లిక్ గార్డెన్ చేపడు తున్న ఏర్పాట్లను సందర్శించారు. బుధవారం 17వ తేదిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన దినోత్సవం వేడకల నిర్వహణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొనుచున్న నేపథ్యంలో నిర్దేశించిన సమాయానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముందస్తు పోలీసు అధికారులు చేపట్టే రిహార్సల్స్ ను,కార్యక్రమ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. సి.ఎం. డయాస్,వి.ఐ.పి.ల గ్యాలరీలు,పోలీసుల గౌరవ వందనం, ప్రోటోకా ల్‌లను చేపట్టే ఏర్పాట్లనుకూడా సంబంధిత అధికారు లతోకల్సి పరిశీలించారు. ప్రారంభంలో ఈనెల 17వ తేదిన గన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపంవద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు తదితరులు అమరవీ రులకు ఘనంగా నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటిస్తారని,అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమ వేడకల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్,బల్దియా, హెచ్.ఎం .డి.ఏ., ఆర్.అండ్ బి.,ఐ.అండ్ పి.ఆర్.ఓ. ,హార్టికల్చర్,పోలీసు తదితర అధికారులు పాల్గొన్నారు.

## అనాథలు,పేదల కోసం టీజీఎస్‌ఆర్టీసీ యాత్రాదానం పేరుతో వినూత్న సేవాకార్యక్రమం

### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్ర దానం' పేరుతో వినూత్న కార్యక్రమానికి టీజీఎస్‌ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.సోమవారం మియాపూర్ మియాపూర్-1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ తి అశ్విని దేవీలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్ర దానం కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకు వస్తున్న టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్ర దానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా టీజీఎస్‌ఆర్టీసీ యాత్రా నిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు కూడా తమ ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది కృషి చేయాలన్నారు.దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసి ,సూపర్ లీగ్జరి , బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుందని , టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేక రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేస్తే వారికి టీజీఎస్‌ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తోంది. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్జీవోలు స్పాన్సర్ చేసి.. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. స్థానిక ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు.ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 9959226153 , 7659029882 మరియు టోల్ ఫ్రీ నెంబర్ : 040-69440000 , 040-23450033 లకు కాల్ చేసి సమాచారం ఇస్తే ,సంబంధిత అధికారులు తిరిగి సంప్రదించి పూర్తి వివరాలను తెలియజేస్తారని, ఈ కార్యక్రమం ద్వారా ఆనాధలు ,నిరాశ్రయులు ,దివ్యంగులు ,నిరుపేద విద్యార్థులకు జీవితంలో మరపురాని అనుభూతిని కలిగించవచ్చని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నాయకత్వంలో మంజూరైన మొత్తం 140 మంది లబ్ధిదారులకు సోమవారం నియోజకవర్గానికి చెందిన పలు డివిజన్ల చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా రూ.49,34,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అందుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చూస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా కుదేలైన నిరుపేదలకు ఈ సాయం ఎంతో అవసరమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు కల్పించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు కనిపించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా తెలంగాణ సాంస్కృతిక గొప్పతనానికి ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ పండుగను మనసురాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఆడపడుచుల కోసం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని, కోసం స్థానికంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా నాగమయ్య నగర్ కాలనీలో పార్క్ అభివృద్ధి ఆర్య అవసరమని, పార్కులో పచ్చదనం అభివృద్ధి, బోర్ వెల్ డ్రిల్లింగ్, హాయ్ మాస్టర్ లైట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## ప్రజావాణికి 219 విన్నపాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 219 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 68 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 151 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 55, సికింద్రాబాద్ జోన్ లో 33, శేరిలింగంపల్లి జోన్ లో 30, ఎల్బీనగర్ జోన్ లో15, చార్మినార్ జోన్ లో 11, ఖైరతాబాద్ జోన్ లో 7 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 68 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 43, ఇంజనీరింగ్ 6, హెల్త్ అండ్ శానిటేషన్, స్పోర్ట్స్ విభాగాలకు 5 చొప్పున, ట్యాక్స్ సెక్షన్, అడ్మిన్, ఫైనాన్స్, ల్యాండ్ అక్విజిషన్ విభాగాలకు 2 చొప్పున, ఎలక్షన్ విభానికి ఒక ఫిర్యాదు అందింది.ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, సత్యనారాయణ, సి సి పి శ్రీనివాస్, అడిషనల్ సిసీపీ గంగాధర్, విజిలెన్స్ డి.ఎస్.పి నర్సింహా రెడ్డి, జేసీ శానిటేషన్ మోహన్ రెడ్డి, జేసి హెల్త్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెడికవర్ హాస్పిటల్స్ విస్తరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ చైన్‌లలో ఒకటిగా కొనసాగుతూ వస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ విస్తరణ బాట పట్టింది. తెలంగాణలో భాగ్యనగరంలో రెండు ప్రాంతాల్లో కొత్తగా 2 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేస్తోంది. ఒకటి సికింద్రాబాద్‌లో, మరొకటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కోకాపేటలో అందుబాటులోకి రానున్నాయి. సికింద్రాబాద్‌లో కొత్త మెడికవర్ హాస్పిటల్ రెడీ అయిపోయింది. ఇది సెప్టెంబర్ 16న ప్రారంభం కానుంది. మెడికవర్‌కు ఇది 24వ హాస్పిటల్ అవుతుంది. మెడికవర్ రూ.100 కోట్లతో ఈ హాస్పిటల్‌ను నిర్మించింది. దాదాపు 300 బెడ్స్ కెపాసిటీతో ఈ హాస్పిటల్ ప్రారంభం కానుంది. కాగా ఇప్పటికే మెడికవర్.. తెలంగాణ, ఏపీ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మెడికవర్ హాస్పిటల్ రూ.2 వేల కోట్ల టర్నోవర్‌ను లక్ష్యంగా నిర్దేశించుకుందని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృష్ణ తెలిపారు. సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మాణంలో ఉన్న హాస్పిటల్ ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ హాస్పిటల్‌ను 500 బెడ్స్ కెపాసిటీతో నిర్మిస్తున్నట్లు వివరించారు. మెడికవర్‌కు ఇది 25వ హాస్పిటల్ కానుంది. ఇంకా ఇందులో క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కూడా ఉంటుందని తెలిపారు. ఈ హాస్పిటల్ నిర్మాణానికి రూ.150 కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు. అలాగే మెడికవర్ ఐపీవో అంశంపై కూడా అనిల్ కృష్ణ స్పందించారు. వచ్చే ఏడాదిలో ఐపీవోకు వస్తాయని స్పష్టం చేశారు. ఐపీవో ద్వారా సమీకరించిన నిధులను హాస్పిటల్స్ విస్తరణ, రుణ భారం తగ్గింపు వంటి వాటికి ఉపయోగిస్తామని అన్నారు. కాగా కంపెనీకి దాదాపు రూ.1,000 కోట్ల మేర రుణ భారం ఉందని చెప్పారు. టైర్ 2 పట్టణాలు సహా మెట్రో సిటీలపై ఎక్కువగా ఫోకస్ చేసినట్లు తెలిపారు. ఇతర చిన్న హాస్పిటల్స్‌ను టేకోవర్ అనేది ఉండదని, అయితే మంచి అవకాశం ఉంటే పరిశీలిస్తామని తెలిపారు. అలాగే భూమి కొనుగోలు చేసి హాస్పిటల్స్ ఏర్పాటు అంశం గురించి ఆలోచిస్తున్నామని, అయితే ఇది క్షేత్ర స్థాయి సాధ్యాసాధ్యాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. తెలుగు రాష్ట్రాలు కాకుండా దేశంలో చూస్తే బెంగళూరు, పుణే వంటి నగరాల్లో విస్తరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇంకా హైదరాబాద్‌లోని చందానగర్‌లోని హాస్పిటల్ కెపాసిటీని మరింత పెంచుతామని, కొత్తగా 150 బెడ్లను యాడ్ చేస్తామని పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే అన్ని హాస్పిటల్స్‌లో బెడ్ల సంఖ్య 6,400 వరకు చేరుకుంటుందని తెలిపారు. సరైన క్లినికల్ ట్యాలెంట్‌ను ఒడిసిపట్టుకోవడం అనేది హెల్త్‌కేర్ రంగంలో పెద్ద సవాలుగా మారిందని ఆయన అన్నారు. దాదాపు అన్ని హాస్పిటల్స్ కూడా ఈ విషయంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని వివరించారు. అలాగే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అంశంపై కూడా ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో హెల్త్‌కేర్ రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఏఐతో రోగులకు మెరుగైన సేవలు అందించొచ్చని అభిప్రాయపడ్డారు. హెల్త్‌కేర్ రంగంలో వైద్య ఖర్చులు కూడా పెరుగుతూ వస్తున్నాయని తెలిపారు. డాలర్ రూపాయి మారకపు విలువ, కొత్త కొత్త ప్రొడక్టులు, సుంకాలు సహా పలు అంశాలను కారణాలుగా పేర్కొన్నారు. తమ హాస్పిటల్స్‌లో డాక్టర్ల నిర్ణయమే అంతిమం అని, అందులో మేనేజ్మెంట్ కలుగజేసుకోదని, రోగులకు ఎంత వరకు ఏ సేవలు అవసరమో.. వాటినే అందిస్తామని భరోసా కల్పించారు.

## భారత అభ్యుదయ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: జియాగూడలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన భారత అభ్యుదయ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002–2003 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులుకల్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక ట్రస్ట్ సభ్యులు కె. కమల్ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, నాటి,నేటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని,పూర్వ విద్యార్థులతోకల్సి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్గ్గా 23 ఏళ్ళ సుధీర్ఘ కాలం తర్వాత పాత జ్ఞాపకాలను నెమరువేసుకునేందుకు అందరు కల్సికట్టుగా గత 23ఏళ్ళ తర్వాత పాఠశాలకు వీడ్కోలు పలికి,వివిధ రంగాల్లో, వివిధ హోదాల్లో, వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఆదివారం పాఠశాలకువచ్చి,నాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను,నేటి ఉపాధ్యాయులను మర్యాద పూర్వకంగా గురువులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరుకల్సి ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా స్కూల్ బ్యాగ్‌లు,షూసులు అందజేశారు.

## నగరంలో కురిసిన భారీ వర్షాలకు తాము సైతం అంటూ వర్షంలో విధులు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: నగరంలో కురిసిన కుండ పోత వర్షానికిగాను నగర రోడ్లు జలమయం కావడంతో,ట్రాఫిక్ స్తంభించిపోయి,రాకపోకలకు తీవ్ర ఇబ్బం దిగా మారింది. ఈ సందర్భంగా వర్షంవల్ల కలిగిన ఇబ్బందులను తొలగిం చేందుకు నడుంబిగించిన బల్దియా,హైడ్రా అధికార,సిబ్బంది చేపడుతున్న పునరు ద్ధరణ పనుల్లో తాము సైతం ముందుంటామని నగర ట్రాఫిక్ పోలీసులు నిరూపించుకున్నారు. అందులో భాగంగా ఆదివారం జంట నగరంలోని పలు ప్రధాన రోడ్ల చౌరస్తాల్లో నగర ట్రాఫిక్ పోలీసులుసైత ం,బల్దియా,హైడ్రా సిబ్బంది చేపడుతున్న పునరుద్ధరణ,మరమ్మతు పనుల్లో ట్రాఫిక్ పోలీసులు స్వయంగా పాల్గొని,వర్షంలో తడుస్తూ , వారికి అండగా నిలబడి,తమవంతు సేవలు అందించారు.

# హైదరాబాద్‌లో మూడురోజుల అంతర్జాతీయ యుఎక్స్‌ఇండియా సదస్సు

## ట్రైడెంట్ హోటల్లో సెప్టెంబర్ 18 - 20 వరకు మూడురోజుల సదస్సు

UXINDIA
18-20 SEP | TRIDENT, HYDERABAD

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 21వ అంతర్జాతీయ యుఎక్స్‌ఇండియా25 సదస్సు సెప్టెంబర్ 18 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో జరుగనుంది. ఈ సదస్సుల్లో 1,400 మందికి పైగా ప్రతినిధులు, 80 మందికి పైగా ప్రపంచవ్యాప్తంగా నిపుణులు, 10 మంది ప్రధాన వక్తలు పాల్గొననున్నారు. భారతదేశం యొక్క యూ ఎక్స్ విప్లవానికి మార్గదర్శకత్వం వహించిన లాభాపేక్షలేని సంస్థ యుఎంఓ డిజైన్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం,డిజైన్ విద్య, అభ్యాసం సమాజ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో 25 సంవత్సరాలను జరుపుకుంటుంది. బెంగళూరులో రెండు ఎడిషన్స్ తర్వాత, యుఎక్స్‌ఇండియా హైదరాబాద్‌ను డిజైన్ సంభాషణ ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా మార్చడానికి సిద్ధంగా ఉంది. ఈ సంవత్సరం థీమ్, డిజైన్: ఒక జీవన విధానం – వ్యవస్థాపకత భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉత్పత్తులు వెంచర్‌లను రూపొందించడంలో డిజైన్ మరియు కృత్రిమ మేధస్సు యొక్క శక్తివంతమైన కలయికను నొక్కి చెబుతుంది. ఈ సమావేశం డిజైనర్లను సేవా డెలివరీకి మించి అడుగు పెట్టడానికి,వ్యవస్థాపకతను స్వీకరించడానికి వ్యాపార పరివర్తనను నడిపించే మరియు అర్థవంతమైన వినియోగదారు అనుభవాలను సృష్టించడంలో నాయకులుగా తమను తాము నిలబెట్టుకోవడానికి ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమంలో డిజైన్ ప్రదర్శనలు ఉంటాయి. వీటిలో కొత్త ఆవిష్కరణలతో కూడిన వ్యాపార ఆలోచనలను యువ వ్యాపారవేత్తలు పెట్టుబడిదారుల ముందు ప్రవేశపెట్టనున్నారు. అలాగే, ప్రపంచ నాయకులు



మాత్రమే పాల్గొనే ప్రత్యేక వేదికలో వ్యూహాత్మక చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా 2030 నాటికి ఒక మిలియన్ మహిళలకు డిజైన్ విద్య అందించాలన్న యుఎంఓ లక్ష్యం దిశగా, మహిళా డిజైనర్ల పాత్రపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. మైక్రోసాఫ్ట్, క్యాండెసెంట్, కాగ్నిజెంట్, ఫ్రెష్‌వర్క్స్, ఫిలిప్స్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు డిజైన్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తుపై చర్చించనున్నారు. అలాగే, ఉత్పత్తులు, ఆవిష్కరణలలో వేగంగా ఎదుగుతున్న కేంద్రంగా హైదరాబాద్ ప్రాధాన్యం పొందనుంది."ఈ ఏడాది యూఎక్స్ ఇండియా సదస్సు మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మలుపు,"అని యుఎంఓ డిజైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాపు కలాధర్ అన్నారు."గత 25 ఏళ్లుగా మేము డిజైన్‌ను జీవన విధానంగా ప్రజల్లోకి తీసుకువస్తున్నాం. ఈ ఏడాది అంశం ద్వారా డిజైనర్లు ఆవిష్కరణలలో ముందుండి, వ్యాపారాన్ని దిశానిర్దేశం చేసి, భవిష్యత్తును మలచాలన్న మా దృష్టిని ప్రతిబింబిస్తోంది."ప్రత్యేక శిక్షణ శిబిరాలు,సరికొత్త ప్రధాన ప్రసంగాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత డిజైన్, మార్పు తీసుకువచ్చే నాయకత్వం వంటి అంశాలతో కూడిన చర్చలతో, ఈ సదస్సు కేవలం ఒక సమావేశం కాదు, భవిష్యత్ డిజైన్ దిశను తిరిగి నిర్వచించే మార్పును తెచ్చే గ్లోబల్ వేదిక కానుంది.

## కొత్తకుంట చెరువును సుందరవనంగా తీర్చిదిద్దేందుకు వాసవి లేక్ సిటీ యాజమాన్యం కృషి



హఫీజ్ పేట,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట లోని హనుమాన్ యూత్ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రకాష్ నగర్, వినాయక్ నగర్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు వాసవి లేక్ సిటీ యాజమాన్యం వెంటనే స్పందించి కొత్త కుంట చెరువు కట్టపై సుందరమైన గార్డెన్ ను, వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను కూడా నాటిస్తామని తెలియజేశారు. ముందుగా ఇచ్చిన మాట ప్రకారం కట్ట మైసమ్మ మందిరం పునర్నిర్మాణానికి చేయూతనిస్తామని తెలిపారు. బతుకమ్మలు వేయడానికి బతుకమ్మ పాండ్ కూడా నిర్మించి ఇస్తామని తెలిపారు. కొత్తకుంట వాకర్స్ క్లబ్ మెంబెర్స్ అభ్యర్థన మేరకు ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్స్, వాకర్స్ కోసం వాష్ రూమ్స్ నిర్మించి ఇచ్చే విషయంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించారు అని స్థానిక నాయకుడు దాత్రీనాథ్ గౌడ్ తెలిపారు.

# మీషో మాల్‌తో డాబర్ అండ్ రెకిట్ భాగస్వామ్యం

meesho

అమీర్ పేట,మేజర్ న్యూస్: మీషో మాల్ ఎఫ్ ఎమ్ సి జి ప్లేయర్లు డాబర్ మరియు రెకిట్‌లతో భాగస్వామ్యాలను ప్రకటించింది. ఈ అనుబ ంధంతో,డ్యారెక్స్,మూవ్, వీట్,డెట్టాల్ మరియు డాబర్ వంటి గృహ పేర్లు ఇప్పుడు మీషో యొక్క విలువ-స్పృహ ఉన్న వినియోగదా రులకు, ముఖ్యంగా టైర్-టు ప్లస్ నగరాల్లో అందుబాటులో ఉన్నాయి.ఈ సహకారం నాణ్యమైన ఉత్పత్తులను సరసమైనదిగా మరియు భారతీయ గృహాలకు అందుబాటులో ఉంచాలనే భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.విస్తరించిన పోర్ట్‌ఫోలియో వ్యక్తిగత సంరక్షణ విభాగంలో మీషో మాల్ ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది.ప్రారంభించిన ఒక నెలలోనే,ప్లాట్‌ఫామ్ హెయిర్ ఆయిల్స్,ఓరల్ కేర్ మరియు పర్సనల్ హైజీన్ వంటి వర్గాలలో ట్రాక్షన్‌ను చూసింది. రూర్కీ,జబల్పూర్,తంజావూర్,నాసిక్ మరియు షిల్లాంగ్ వంటి నగరాల నుండి అధిక ట్రాక్షన్ వస్తోంది.ముఖ్యంగా,కొత్త ఆన్‌లైన్ దుకాణదారులలో ఎక్కువ మంది టైర్ టు ప్లస్ ప్రాంతాల నుండి వచ్చారు,ఇది మెట్రోలకు మించి విలువ ఆధారిత ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న అభిరుచిని ప్రతిబింబిస్తుంది.భవిష్యత్తులో,మీషో అదనపు బ్రాండ్‌లను నిలుపుకోవడం మరియు ఆన్‌బోర్డింగ్ చేయడం ద్వారా తన ఉత్పత్తి కలగలుపును విస్తరించాలని యోచిస్తోంది,తక్కువ టికెట్ ఉత్పత్తులను అందించడానికి మరియు అధిక ఫ్రీక్వెన్సీ ఉత్పత్తి వర్గాలలో వ్యాప్తిని పెంచడానికి వీలు కల్పిస్తుంది,ప్రత్యేకంగా ధరల ఎస్ కె యూ లను పరిచయం చేస్తుంది మరియు క్యూరేటెడ్ బండిల్‌లను అందిస్తుంది.టైర్ టు ప్లస్ మార్కెట్లలో మీషో ఉనికిని పెంచుకోవడం ద్వారా,మీషో భాగస్వామి బ్రాండ్‌లు సరసమైన,విశ్వసనీయ ఎంపికలను కోరుకునే భారతీయ కుటుంబాలతో వారి సంబంధాన్ని బలోపేతం చేయడంలో సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఈఎస్సిఐ కాలేజీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు**

**మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాలేజ్ సిబ్బంది**






హైదరాబాద్ మెజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రకృతి సంపదను విధ్వంసం చేయకుండా ఇంజనీరింగ్ పనులు నిర్వహించినపుడు ప్రజలకు కూడా ప్రకృతి పర్యావరణాన్ని పంచినవారవుతారని డాక్టర్ కొలిగొట్ల వెంకట మురళి అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి ఉత్సవాలు గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో సోమవారం 15 సెప్టెంబర్, 2025 ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మురళి మాట్లాడుతూ... ఇంజనీరింగ్ పనుల్లో భాగంగా భారీ పరిశ్రమలు, భారీ ప్రాజక్టులతో వేలాది ఎకరాల ప్రకుతి సంపద ధ్వంసం కావడం భావితరాలకు నష్టం కాకుండా చూడాలని, తక్కువ స్థలంలో ఎక్కువ టెక్నాలజీని ఉపయోగించడం వలన లాభం ఉంటుందన్నారు. వెంకటరమణ నో ఫుడ్ వేస్టేజ్ సంస్థకు డైరెక్టర్ గా పనిచేస్తూ వృధాగ మిగిలిన ఆహారాన్ని హొటల్స్ రెస్టారెంట్స్, ఫంక్షన్స్ హాల్స్ నుండి సేకరిస్తూ రోజుకు పదిహేను వందల మంది అన్నార్తులకు పంచుతున్నారు.ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర రావు మాట్లాడుతూ... మోక్షగుండం విశ్వేశ్వరయ్య అతి పేదకుటుంబం నుండి వచ్చారని, ప్రపంచమే ఆశ్చర్యపడే సాగునీటి ప్రాజెక్టులు వందేళ్ల కిందటే కట్టడాన్ని చూసి, వారి ఇంజనీరింగ్ ప్రతిభకు మెచ్చి బ్రిటిష్ ప్రభుత్వం అతన్ని గౌరవిస్తూ "సర్" అనే గొప్ప బిరుదును ప్రసాదిస్తే, భారత ప్రభుత్వం అత్యున్నతమైన పౌర సత్కారం "భారతరత్న" బిరుదును మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారికి ఇవ్వడం ప్రతి ఇంజనీర్ గర్వపడాలన్నారు. హైదరాబాద్కు వరద నియంత్రణ వ్యవస్థ లో భాగంగా 1909 లో చేపట్టిన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలతో, వారు చీఫ్ ఇంజనీరుగా నిర్మించిన కృష్ణరాజ సాగర ఆనకట్టతోపాటుగా పలు చిన్న పెద్దా ప్రాజక్టులతో ప్రజలు పుష్కలంగా ఆహారాన్ని పండిస్తున్నారు .మారుతున్నకాలానికి అనుగుణంగా ఇంజనీర్లు తమతెలివి తేటలను పెంచుకునే వీలుగా కలకత్తా హెడ్ క్వార్టర్ గా 1920 లోనే ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ సంస్థ ఏర్పాటయిందని, దేశంలోనే అనేక ప్రాంతాల్లో వీటి శాఖలను ప్రారంభించగా, దేశంలోనే ఒకేఒక్క ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా 1981 లో హైదరాబాద్ లో ప్రారంభమైందని, గత నలభై నాలుగేళ్లుగా కొన్ని లక్షలాది మంది ఇన్ సర్వీస్ ఇంజనీరింగ్ స్టాఫ్ కు పవర్ అండ్ ఎనర్జీ, సివిల్ ట్రాన్స్ పోర్టేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర పన్నెండు డివిజన్లలో ప్రావీణ్యం కలిగిన ఫ్యాకల్టీలతో శిక్షణ ఇస్తున్నట్లు డాక్టర్ జి. రామేశ్వర రావు అన్నారు. సమావేశంలో చీఫ్ ప్రాజెక్టు ఇంజనీర్ డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కోర్సుల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్, కంప్యూటర్, మెరైన్ ఇంజనీరింగ్ తో పాటుగా ఏరోస్పేస్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, డేటా సైన్సెస్ తదితర ఎన్నో కోర్సులు కొత్తవి వస్తున్నాయని, ఎప్పటికపుడు నాలెడ్జి అప్ డేషన్ చేసుకుంటేనే గానీ ఇంజనీరింగ్ అద్భుతాలు సృష్టించలేమన్నారు.పవర్ అండ్ ఎనర్జీ హెడ్ ఉబ్బ విద్యాసాగర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ రెవెల్యూషన్ గుండ్రంగా తిరిగే ఒక చక్రం కనిపెట్టడంతో మొదలైన పనులు నేడు విశ్వాంతరాళం వరకు వెళ్లాయన్నారు. రెండు చక్రాల సైకిల్, మూడు చక్రాల ఆటోలు, నాలుగు చక్రాల విమానాలు, ప్రతి వ్యాగన్ కు వుండే నాలుగు చక్రాల వీల్స్ ఎన్నో వ్యాగన్స్ తో ప్రయాణిస్తున్న రైళ్లు అన్నీ కూడా ఇంజనీరింగ్ అద్భుతాలన్నారు.సమావేశం ప్రారంభానికి ముందు కాలేజ్ ప్రాంగణంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి డైరెక్టర్ తో సహా పలువురు ఇంజనీరులు, కాలేజ్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమావేశంలో ప్రొఫెసర్ వెంకటరెడ్డి కాలేజ్ చీఫ్ ఎస్. లక్ష్మి కాంత రావు, డిప్యూగీ గీ%ఖీ% డాక్టర్ పి. రాజారావుతో పాటుగా, కాలేజ్ ఫ్యాకల్టీలు డాక్టర్ ఆర్, వెంకటరెడ్డి, డాక్టర్ డాక్టర్ యు ఎస్. జ్యోతి, డాక్టర్ విద్యాసాగర్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, డాక్టర్ ఎ సాగర్, సాయి కోశోర్, డాక్టర్ భరత్, అనితా అగర్వాల్, డాక్టర్ రాజేశ్వరి, , ఆదినరేష్, సౌమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో ఇంజనీర్స్ డే సందర్భంగా సర్క్యూలర్ ఎకానమీ సెల్ ను కాలెజ్ డైరెక్టర్ రామేశ్వర్ రావు అతిథుల సమక్షంలో ప్రారంభించారు.

# బాధ్యతాయుతంగా వ్యవహరించండి

**యువతకు మానసిన శాస్త్రవేత్తల సూచన**

**గీతంలో పనిచేసే చోట నైతిక ప్రమాణాలు, పద్ధతులపై చర్చ**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: యువ నిపుణులు తమ కెరీర్లలోకి అడుగు పెడుతున్న ప్పుడు బాధ్యతాయుతమైన పద్ధతులను స్వీకరించాలని మానసిక శాస్త్రవేత్తలు సూచించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'పని ప్రదేశంలో నైతిక ప్రమాణాలు,పద్ధతులు' అనే అంశంపై సోమవారం ప్యానెల్ చర్చను నిర్వహించారు. కార్పొరేట్ సైకాలజిస్ట్ దేబన్విట్టా కహోలి, అపోలో ఆస్పత్రిలో వెల్నెస్ కౌన్సిలర్ శ్రీజ దాట్ల విశిష్ట ప్యానలిస్టులుగా పాల్గొన్నారు. సంస్థాగత వాతావరణాలలో సమగ్రత, వృత్తి నైపుణ్యం, శ్రేయస్సును పెంపొందించడంపై వారు తమ నైపుణ్యాన్ని పంచుకున్నారు. స్థిరమైన వృద్ధి, ఆరోగ్యకరమైన పని ప్రదేశాల సంస్కృతికి పునాదిగా నైతికత యొక్క ప్రాముఖ్యతను వారు ప్రముఖంగా ప్రస్తావించారు. జీఎస్ హెచ్ఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందిని ఈ చర్చను సమన్వయం చేయగా, ఈ కార్యక్రమాన్ని సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్, మహిళా సాధికారత సెల్ సమన్వయకర్త ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ సమన్వయం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ప్యానెలిస్టులతో చురుకుగా సంభాషించారు. నైతిక అవగాహన యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ప్రముఖంగా ప్రస్తావించింది.

# దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడంలో హిందీ భాష ముందు ఉంది




హయత్ నగర్, మేజర్ న్యూస్: దేశ సమగ్రత ఐక్యతను కాపాడుకోవడంలో హిందీ భాష ముందుందని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు అన్నారు. సోమవారం కాలేజీలో ఆయన ఆధ్వర్యంలో హిందీ దివస్, దినకర్ జయంతి, భరత్ ఇందు హరిచంద్ర జయంతి ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల పోటీల్లో బహుమతులను గెలుచుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, అధ్యాపకులు శారద, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యాక్ట్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : యాక్ట్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మి కమలాకర్ కి జీవిత సాఫల్య పురస్కారం, కల్పనా మంతెనకి సుసరుత సేవ రత్న పురస్కారం, శ్రవణ్ రెడ్డికి బెస్ట్ ఫార్మసీ మెయింటనెయన్స్ అవార్డులను అందజేసి ఈ ముగ్గురిని సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ భారత దేశ మొత్తం లో 700 మంది రేఖి థెరపీస్ట్ లను తయారు చేయడమే కాకుండా, 11 మంది ని గ్రాండ్ మాస్టర్ లను తయారు చేసారన్నారు. కుటుంబ భాద్యతలని, వృత్తి బాధ్యతలను సమానంగా పోషిస్తున్నారని, వీరిని సత్కరించటం మమ్మల్ని మేము సత్కరించుకున్నట్లు భావిస్తున్నామని అన్నారు. కల్పనా మంతెన రాందేవ్ రావు హాస్పటల్ లో గత 15 సంవత్సరాలుగా సమాజానికి అత్యున్నతమైమ సేవల్ని అందిస్తున్నారని, సమాజంలో అట్టడుగు వర్గాలకి అత్యున్నతమైన మెడికల్ వైద్య పరమైన సహాయ సహకారాలని స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ అని నిరాట%శీ%కంగా కొనసాగిస్తున్నారన్నారు. వీరికి అబ్దుల్ కలం పేరుమీద అవార్డుని ప్రదానం చేయడం జరిగిందన్నారు. నల్ల శ్రవణ్ కుమార్ రెడ్డి గత 18 సంవత్సరాలుగా రాందేవ్ రావ్ ఆసుపత్రిలో అత్యున్నతమైన ఫార్మసీ సేవలు అదించడమే కాకుండా అనేక మందికి అన్నదానం, రక్త దానం, అత్యవసర పరిస్థితి లో ఉన్న (ఎమర్జెన్సీ) రోగులకి సేవచేయడం ద్వారా శ్రవణ్ రెడ్డికి ఈ అవార్డుని ప్రధానం చేయడం యాక్ట్ నౌ ఆర్గనైజషన్ వారు అత్యంత గౌరవ పురస్కారంగా భావిస్తున్నారన్నారు. లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ తనకు జీవిత సఫల్య పురస్కారాన్ని ఇచ్చిన యాక్ట్ నౌ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కల్పనా మంతెన మాట్లాడుతు ఈ అవార్డు తీసుకోవడం ద్వారా తన భాధ్యత మరింత పెరిగిందని అన్నారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి సేవలను కూకట్పల్లి ప్రాంతానికే కాకుండా మిగతా పరిసర ప్రాంతాలకు విస్తరించాలని తెలిపారు.శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ సమాజం పట్ల మరింత భాదతాయూతంగా ప్రవర్తిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ కమలాకర్, డాక్టర్ యోబు, సరస్వతి, శోభా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో యాక్ట్ నౌ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ మూర్తి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 77 మంది ప్రతినిధులను సత్కరించడం జరిగింది.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ 25లో, అలాగే గాజులరామారం సర్కిల్ 26 లో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ ప్రజావాణిలో పిర్యాదులు వెల్తువెత్తాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ లో 11 దరఖాస్తులు ముట్టినవి.8 ఇంజనీరింగ్, 1 టౌన్ ప్లానింగ్, 2 ఎలక్ట్రికల్ పిర్యాదులు రాగా, గాజులరామారం సర్కిల్ లో 20 దరఖాస్తులు ముట్టినవి. 12 ఇంజనీరింగ్, 3 శానిటేషన్, 2 టౌన్ ప్లానింగ్, 1 ఎలక్ట్రికల్, 2 రెవెన్యూ సెక్షన్ పిర్యాదులు వచ్చాయి. ప్రజల తమ దృష్టికి తీసుకువచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అధికారులు తెలియజేశారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి అని, అర్హులైన ప్రతీ ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జూల అండాలు, యార్లగడ్డ స్వరూప రాణి, అలియాబాద్ ప్రమీల గతంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని సోమవారం కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ నగర్‌లో పర్యటించిన బీజేపీ నాయకులు మేకల కీర్తి హర్ష కిరణ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిన్న బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్‌లో కురిసిన కుండపోత వర్షానికి ఒక ఇంటి పైకప్పు కూలిపోయి ఇల్లు శిథిలావస్థకు చేరింది. వారిని బౌద్ధనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ బీజేపీ నాయకులతో కలిసి పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు ముదిరాజ్, కొమురయ్య, మూల అర్వింద్, సత్యనారాయణ, శ్యామ్ ముదిరాజ్, శ్రీనివాస్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి ఆ కన్స్ట్రక్షన్‌పై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్






నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి సర్వేనెంబర్ 454 నందు ప్రభుత్వ భూములు 400 గజాలు ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమి బోర్డు తీసివేసి సిమెంట్ రోడ్డు వేసుకోవడంపై తక్షణమే ఆ కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి, రోడ్డును తొలగించి ప్రభుత్వ భూమిని అని బోర్డు పెట్టాలని ప్రజావాణిలో ఆకుల సతీష్ సోమవారం అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుకు స్పందించిన అడిషనల్ కలెక్టర్ ఎంఆర్ఓకి ఫోన్ చేసి చర్యలు తీసుకొని బోర్డు పెట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 454, బాచుపల్లి నందు ప్రభుత్వ భూమి పెద్దచెరువు కట్టని అనుకొని ఉన్నదని, ఈ ప్రభుత్వ భూమి నందు కొంత స్థలం ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించారన్నారు. అక్రమ హెచ్ఎండిఏ అనుమతులపై పలుమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమిషనర్, హెచ్ఎండిఏ అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చి ఆ కన్స్ట్రక్షన్ సహాయ సహకారాలు అందించారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణతో మర్యాద పూర్వక కలియక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జోనల్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ ను సోమవారం మటన్ చికెన్ షాప్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మటన్ చికెన్ షాప్ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మటన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌలీకర్ ఆశోక్, చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్, నాయకులు గౌలీకర్ శైలేంధర్ , గౌలీకర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సానిటేషన్ అండ్ హెల్త్ చీఫ్‌గా నల్లగండ్లకు చెందిన ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్, సంఘ సేవకురాలు,వౌ అండ్ మామ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకురాలు డా. దివ్య చందనా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఠాకూర్ తగిన నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డా. దివ్య చందనా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ మిషన్ మోది రాష్ట్రీయ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఠాకూర్ తనమీద ఎంతో నమ్మకంఉంచి,తనను తెలంగాణ రాష్ట్ర సానిటేషన్ అండ్ హెల్త్ విభాగానికి ప్రత్యేకంగా చీఫ్‌గా నియమించినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. తాను ఓ డాక్టర్‌గా, సంఘ సేవకురాలిగా విధులు నిర్వహిస్తున్నందునే,సమాజాభివృద్ధికి తను అందిస్తున్న సేవలను సంఘ్ గుర్తించి, తనకు ఈ పదవిలో నియమించిందన్నారు. సంఘ్ తరపున తెలంగాణ రాష్ట్రంలో పరిశుభ్రత,ఆరోగ్యంపట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,ప్రజల్లో సానిటేషన్,హెల్త్‌మీద తగిన అవగాహన కార్యక్రమాలు చేపట్టి,ప్రజలను చైతన్యవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా పాటుపడతానని డా. దివ్య చందనా తెలిపారు

## పెన్షన్లు పెంచాలని కోరుతూ తాసీల్దార్‌కు వినతి



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ కేశంపేట తాసీల్దార్ ఆజం అలీకి సోమవారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ లబ్దిదారులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా వికలాంగులకు 6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి స్త్రీలు, చేనేత, గీతా కార్మికులకు 4 వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోతే మరో ఉద్యమం ప్రారంభిస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను, నాయకులు కిరణ్‌మాదిగ, సిలివేరి యాదమ్మ, మైసయ్య, గంజాయి ధశరథం, రమేష్, మల్లయ్య, యాదయ్య, నిర్దవెల్లి యాదయ్య, పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఫించన్లు పెంచాలని తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి

మహేశ్వరం,మేజర్ న్యూస్ (సెప్టెంబరు 15) : పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహాశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం అధికారులకు కొత్త పింఛన్ల మంజూరుతో పాటు పాత పెంఛన్లుపెంచాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల లోపు పింఛన్లు పెంచకపోతే తమ సత్తా చూపిస్తామని హెచ్చారించారు.పెంఛన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాడానికి పింఛనుదారులంతా సిద్దంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేందర్ మాదిగ,బాబు మాదిగ,గణేష్ మాదిగ,కృష్ణ ,నవీన్, జంగయ్య, శ్రీకాంత్, అశోక్, రాజు,చంద్రయ్య,లావణ్య,మల్లమ్మ,ఎల్లమ్మ,వెంకటమ్మ, యాదమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయరాగవాహిని



ప్రణయ రాగ వాహిని శీర్షికన త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది. ఎస్.చంద్రజ్యోతి(బీఎస్ఎన్ఎల్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మంగళంపల్లి స్వర్ణ, సుబ్బిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాటలను ఆలపించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



ఆదివారం రాత్రి మౌలాలిలో సీనియర్ నేత రయూసుద్దీన్, జోయబుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ హజరై, ముస్లింలకు మౌలాలి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాజాపాషా, నవాబ్ స్థానిక ముస్లింలు లు పాల్గొన్నారు

## స్వరరాగస్రవంతి



స్వరరాగస్రవంతి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది. ఈ కార్యక్రమంలో వంశీ అధినేత వంశీరామరాజుకు స్వర్ణకంకణం బహుకరణ జరిగింది.పద్మశ్రీలత పాడిన పాటలు అలరించాయి
**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**